ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 14.04.2024 సమయం: 13. 10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని ఈరోజు ఘనంగా జరుపుకుంటున్నారు.
2. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.
3. గత పదేళ్ళలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, తెలంగాణకు చేసిన అన్యాయాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు కరీంనగర్ లో నిరసన దీక్షలు చేపట్టారు.
4. భారతీయ జనతా పార్టీ " సంకల్ప్ పత్ర్ " పేరుతో ఈరోజు లోక్ సభ ఎన్నికల మ్యానిఫెస్టోని ఢిల్లీలో విడుదల చేసింది.

-------

అంబేద్కర్ – లీడ్

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని ఈరోజు ఘనంగా నిర్వహిస్తున్నారు. దేశానికి , దళితవర్గాల అభ్యున్నతికి డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకుంటూ వాడవాడలా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నారు. అంబేద్కర్ జీవితం, సందేశాలతో పలుచోట్ల ప్రత్యేక సభలు, సమావేశాలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

\- డెస్క్

అంబేద్కర్-శ్రీధర్ బాబు

రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలో మంత్రి శ్రీధర్ బాబు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాజ్యాంగ స్ఫూర్తితో,అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. తెలంగాణా విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల్లో రాణించేలా వారి ప్రావీణ్యతను పెంచడం కోసం ప్రత్యేకంగా నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. హైదరాబాద్ నుండి ప్రతి నియోజకవర్గంలో కోచింగ్ సెంటర్లకు వీడియోలు, ఆడియోల ద్వారా కోచింగ్ ప్రక్రియను ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. కొన్ని పార్టీలు రాజ్యాంగాన్ని వారికి అనుగుణంగా మార్చాలనే ఆలోచన చేస్తున్నాయని, గత పది సంవత్సరాలపాటు అంబేద్కర్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవస్థను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

(PTC)

అంబేద్కర్ - పార్టీలు

హైదరాబాద్ లోని కాంగ్రెస్ ప్రధాన కార్యలయం గాంధీ భవన్ లో పి సి సి సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్ రావ్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. బి జె పి కార్యాలయంలో రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజ్య సభ సభ్యుడు Dr K లక్ష్మణ్ సహా పలువురు సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

- ఎంఎస్ఎల్

అంబేద్కర్ ఏ ఐ ఆర్

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కేంద్రం అధిపతి హరి సింగ్, ప్రాంతీయ వార్తా విభాగం అధిపతి M S మహేశ్, కార్యక్రమవిభాగం అధిపతి

ఉదయ శంకర్, ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ రమేశ్ సుంకసారి సహా పలువురు అధికారులు, సిబ్బంది  అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. అందరికీ హక్కులకోసం రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ చూపిన దార్శనికతను గుర్తు చేసుకున్నారు. ఆయన బోధనలనూ, సిద్ధాంతాలనూ ఆచరించటమే ఆయనకు నిజమైన నివాళి అని  వక్తలు పేర్కొన్నారు.

(MSL)

అంబేద్కర్ - జిల్లాలు

డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సంగారెడ్డి పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్  వల్లూరి క్రాంతి పూలమాలవేసి నివాళులర్పించారు.  జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ వెల్ఫేర్ అధికారి కె. దయానంద రాణి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ధర్మపురిలో అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్, ఎం ఎల్ ఏ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తా వద్ద ఉన్న  అంబేద్కర్ విగ్రహం వద్ద  నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. పాలకుర్తి లో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి  అంబేద్కర్ వి(గహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ములుగు జిల్లా  కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి  కలెక్టర్ ఇలా త్రిపాఠి పూలమాల వేసి నివాళులు అర్పించారు.  ములుగు బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

వనపర్తి జిల్లా కేంద్రం – ఐడిఓసీ ఆవరణలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రారంభించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

నల్గొండ జిల్లా వ్యాప్తంగా వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. బిజెపీ, బిఆర్ఎస్ , కమ్యూనిస్టు పార్టీల కార్యాలయాల్లో కూడా అంబేద్కర్ జయంతిని నిర్వహించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఎస్సీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అంబేద్కర్ ను కేవలం జయంతి రోజు మాత్రమే కాకుండా ప్రతిరోజూ స్మరించుకోవాలని అన్నారు.

కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కె. సత్యనారాయణ, కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లాలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ , ఎంపీ పి. బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్, వివిధ సంఘాల నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- పిటిసిలు

ఇంట్రో

రాష్ట్రంలోని జహీరాబాద్ నియోజకవర్గం రెండురాష్ట్రాలకు సరిహద్దులతో కన్నడ, మరాఠీ మాట్లాడే 4 లక్షల మంది ఓటర్లతో ప్రత్యేకత కలిగి వుంది. మరిన్ని వివరాలు....

వాయిస్ కాస్ట్ ....

జహీరాబాద్

తెలంగాణలోని 17 లోక్ సభ నియోజకవర్గాల్లోని జహీరాబాద్ నియోజకవర్గం కొన్ని ప్రత్యేకతలు కలిగి వుంది. నియోజకవర్గాల పునర్విజనలో భాగంగా 2008లో MY మరాధ భాషలు ఇంటు 77 జహీరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో మరాఠీ భాషలు మాట్లాడే ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు. సంగారెడ్డి జిల్లాలో జహీరాబాద్, ఆందోల్, నారాయణ్ ఖేడ్ తో పాటు కామారెడ్డి జిల్లాలోని జుక్కల్, బాన్సువాడ, ఎల్లారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్లు ఈ నియోజకవర్గంలో ఉండగా, జహీరాబాద్ శాసనసభ నియోజకవర్గంలోని న్యాల్ కల్, జహీరాబాద్ మండలాలు నారాయఖేడ్, అసెం నియోజకవర్గంలోని మనూర్, కంగిటి, నాగిల్ గిద్ద మండల నియోజకవర్గంలో ఉన్నాయి. ఈ మండలంలో కన్నడ మాట్లాడేవారు ఎక్కువగా ఉన్నారు. అలాగే జుక్కల్ నియోజకవర్గంలో మరాఠీ మాట్లాడే వారు ఎక్కువగా ఉన్నారు. నియోజకవర్గాల్లో మొత్తం 16 లక్షల 33 వేల 766 మంది ఓటర్లు ఉండగా, కన్నడ, మరాఠి మాట్లాడే వారు సుమారు 4 లక్షల మంది ఉన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పాటైన తర్వాత మూడు సార్లు ఎన్నికలు జరిగాయి. మొదటిసారి కాంగ్రెస్ నుంచి సురేష్ షట్కార్ గెలుపొందగా, 2014, 2019 ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి బిబి పాటిల్ గెలుపొందారు. ఇప్పుడు మారిన కుమీకరణాల మధ్య సురేష్ షెట్కార్ తిరిగి కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తుండగా, బిబి పాటిల్ బిజెపిలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. కాగా, బిఆర్ఎస్ అభ్యర్థిగా డాలి అనిల్ కుమార్ బరిలో దిగారు. జహీరాబాద్ లోక్ సభ నియోజకవర్గం కర్ణాటక, మహారాష్ట్ర సదిహద్దుల్లో ఉండడంతో తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలు ఇక్కడ కనిపిస్తాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులంతా ఇప్పటికే ప్రచారాన్ని ఉధృతం చేశారు.

\- డెస్క్

పొన్నం ప్రభాకర్

10 ఏళ్లుగా బీజేపీ ప్రభుత్వం తెలంగాణ కు చేసిన అన్యాయాల పై కరీంనగర్ డిసిసి కార్యాలయంలో రాష్ట్ర రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిరసన దీక్ష చేపట్టారు. నిరసన దీక్ష లో కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,ఇతర కాంగ్రెస్ నేతలు

ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభం అయిన నిరసన దీక్ష మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగనుంది.

(PTC)

బిజెపి మ్యానిఫెస్టో

లోక్ సభ ఎన్నిలకు భారతీయ జనతా పార్టీ ఈరోజు మ్యానిఫెస్టోని విడుదల చేసింది. సంకల్ప్ పత్ర పేరుతో ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బిజెపి అధ్యక్షుడు జె.పి. నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాధ్ సింగ్ కలిసి ఎన్నికల మ్యానిఫెస్టోని విడుదల చేశారు. "మోదీ గ్యారెంటీ – 2047 నాటికి వికసిత భారత్" ఇతివృత్తంతో 14 అంశాలతో ఎన్నికల మ్యానిఫెస్టోని బిజెపి రూపొందించింది. అభివృద్ధి, దేశ శ్రేయస్సు, యువత, మహిళ, పేదల రైతుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ఈ సంకల్ప్ పత్ర్ కు రూపకల్పన చేశారు. 4 లక్షల మంది పంపిన 15 లక్షల సలహాలు, సూచనలను పరిశీలించి మ్యానిఫెస్టోని రూపొందించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

- ఎన్ఎస్డి